# మరో తుఫాను...

ఒక్కసారిగా ఈదురు గాలులు ప్రారంభమయ్యాయి. ఆ గాలులకు కిరోసిన్ దీపం కొట్టుకొని ఆరిపోయింది. గుడిసె అంతా చీకటి ఆవరించింది. పక్కనున్న కొడుకు ఒక్కసారిగా ఉలిక్కిపడి కెవ్వుమని అరచి తల్లిని బల్లిలా హత్తుకున్నాడు. శాంతమ్మ వాడిని మరింత ఒడిసిపట్టుకుని వాడి వెంట్రుకల్లో చేయిదూర్చి ప్రేమగా నిమురుతూ పెదాలకి స్తనాన్ని అందించింది. ప్రళయాన్ని పసిగట్టిన పసివాని గుండె ఎగిసిపడుతుంది.

బయటి తాడిచెట్టు మట్టల చప్పుడు క్షణక్షణానికి పెరిగిపోతూ గాలి తీవ్రతను తెలియజేస్తుంది. చాపపై పడుకున్న భర్త సాంబయ్య కదలిక వినబడింది. పిల్లవాడు ఏడుస్తూనే వున్నాడు. ఉరుములు మెరుపులతో వర్షం ప్రారంభమయింది. అలా... అలా వర్షం తుఫానుగా మారింది. ఈదురుగాలి తగ్గింది.

కుండపోత వర్షానికి గుడిసె తాటికొమ్మల చప్పుడు భయంకరంగా వినబడుతోంది. ఆ చప్పుడు ఎప్పుడూ విన్నదే. కానీ ఈరోజు ఏదో వికృత విహ్వల శబ్దం... భర్త దగ్గరికి చేరింది శాంతమ్మ. కొడుకు ఏడుపు మానలేదు. వర్షం మరింత ఉధృతమయింది.

పైకప్పు సందుల్లోంచి నీరు టపటపా రాల్తూ ఏకదాటిగా కారు తున్నాయి. బయట జలమయమ్మైంది. గుడిసెలోకి పైకప్పు నుండి బయటినుండి నీరు చేరుతోంది. తుఫాను వర్షం అంతకంతకు పెరిగిపోతూంది. ఎక్కడో చెరువుకు గండిపడ్డట్టుంది. ఉప్పెనలా తన్నుకొస్తున్న వాటి గలగల చప్పుడు పెరిగిపోతోంది.

కొడుకు ఏడుపు ఆగలేదు. పైగా గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. బయట భయంకరమ్మైన నిశీధి. వాడకట్టు గుడిసెల్లో సన్నగా హాహాకారాలు మొదలయినాయి. ఏదో ప్రళయం ముంచేటట్టుంది. దగ్గరికి రమ్మని సాంబయ్య శాంతమ్మని ఒడిసిపట్టుకున్నాడు. కొడుక్కి వర్షం నుండి రక్షణ కలిగేలా కొంగు వాడికి నిండా కప్పింది.

వర్షంతో పాటు గాలి ప్రారంభమ్మై విసిరి విసిరి కొడుతోంది. ఎక్కడో చెట్లు విరిగిపడుతోన్న చప్పుడు. కొడుకు ఏడ్చి ఏడ్చి అలిసిపోయి ఆబగా పాలు తాగడం మొదలుపెట్టాడు. అంతలోనే ఉప్పెనలా నీరు గుడిసెలోకి ప్రవేశించింది. పల్లెపల్లెంతా భయంకరమ్మైన అరుపులు, గుడిసెలు కూలుతున్న చప్పుడు. వాగులు, వంకలు పొంగుతున్న చప్పుడు. కుండపోత వర్షానికి అంతా అతలాకుతలమ్మై కటిక చీకటిలో పరుగులు తీస్తున్న ఆకారాలు.

గుడిసె ఒకవైపు కూలింది. శాంతమ్మ సాంబయ్యల ప్రాణాలు అరచేతిలోకొచ్చాయి. మోకాలిపై నుండి నడుంవరకు ఆవరించుకున్న నీటిమట్టం పెరిగిపోతోంది. 'కాపాడండి... రక్షించండి...' అంటూ అరుపుల హాహాకారాలు మిన్నుముట్టి తుఫాను గాలుల్లో కలిసిపోతున్నాయి. ఎవరికి వారే ఆత్మరక్షణకోసం పరుగులు తీస్తున్నారు.

శాంతమ్మని రక్షించే పనిలో సాంబయ్య కొడుకును రక్షించేపనిలో శాంతమ్మ ఇద్దరూ కలిసి పసివాడిని గట్టిగా పట్టుకొని తోచని దిక్కుకు పరుగులు తీస్తున్నారు.

చెట్లపైనుండి పక్షులు రెక్కలు టపటప కొట్టుకొంటూ నీటిలో రాలిపడుతున్నాయి. ప్రవాహంలో కొట్టుపోతున్న గొడ్ల రంకెలు,గొర్రెల అరుపులు,కోళ్ళ గావుకేకలు గాలిలో కలిసిపోతున్నాయి. కొన్ని మానవాకారాలు హృదయ విదారక చావుకేకలు... పేర్లు పెట్టి వరుసపెట్టి పిలుపులు... అయిన వాళ్ళకోసం దేవు

## కూతురు రాంరెడ్డి

## 'నా' సా'మిరంగ!

**చం**ద్రుడి మీద
నీరుందో లేదో కానీ
రాకెట్ ధాటికి
ఖచ్చితంగా
చంద్రుని కన్నీరు
ఎగిసిపడుతుంది!

**ఆపిల్**

లాటలు. నీటి ప్రవాహం నిలువ నీయడంలేదు. ముందుకు సాగనీయడంలేదు.

మహోధృతంగా ఉప్పెనొకటి వచ్చింది. కొడుకు కెవ్వు మన్నాడు. శాంతమ్మ నీటి ప్రవాహంలో నిలకడ పట్టు కోల్పోతుంది. ఆమె చేతుల్లోంచి వాడిని తీసుకొని గట్టిగా గుండెలకేసి అదిమి పట్టుకొన్నాడు సాంబయ్య. కుడి చేతిలో భార్య చేయి గట్టిగా పట్టుకున్నాడు. మరో క్షణం లోనే మరో ఉప్పెన పొంగుకొచ్చింది. సాంబయ్య చేతిలో నుండి శాంతమ్మ చేయి విడిపోయింది. గావుకేకపెట్టి పరిసరాలు దేవులాడింది.

ప్రవాహంలో కొట్టుకుపోతున్న చెట్లు ఇంటి కమ్ములు, దూలాలు, వాసాలు వంట సామాగ్రి చేతులకు తగులు తున్నాయి. కానీ భర్త జాడగానీ కొడుకు జాడగానీ లేదు. ఒంట్లో సత్తువ సన్నగిల్లుతోంది. నీటిలో నుండి శ్వాస కోశాల్లోకి ప్రవేశించి ఊపిరి సలపనీయడంలేదు. కొట్టుకు పోతున్న దూలం ఒకటి శాంతమ్మ తొంటికి తాకింది. గట్టిగా దాన్ని అదిమిపట్టుకుంది.

❖ ❖ ❖

తెప్ప తాకిడికితేరుకొని తలెత్తి చూసింది శాంతమ్మ. చిన్న దిబ్బ. నీటిలోకి పడిపోయిన చెట్టుకొమ్మల్లో ఇరుక్కుపోయి బార్లాపడివున్న తాను సత్తువ కూడగట్టు కుని దిబ్బపైకి ఎగబాకింది. చుట్టూ చూసింది. కనుచూపు మేర అంతా జలమయం. ఉదయమైనా నల్లని మేఘాలు ఆవరించినందున సూర్యుడు కానరావడంలేదు. తుఫాను తుంపరకు తోడుగా మంచుపొగ ఆవరించుకుంది. గత రాత్రిని తలుచుకుని గట్టిగా అరవాలనుకుంది. కానీ గొంతు పెగల్లేదు.

ఏ దిక్కు చూసినా జనం ఉనికి లేదు. ఊరు జాడలు కానరాలేదు. తనవెంట లేరని తెలిసి కూడా అప్రయ త్నంగా కొడుకు భర్తకోసం తన చుట్టూ చూసుకుంది. కుమిలికుమిలి ఏడ్చింది. తనలాగే ఎక్కడో వాళ్ళిద్దరూ సజీవంగా ఉండాలని దేవుడిని వేడుకొంది. జుగుప్సగా మారిన తన ఆకారాన్ని తడిమిచూసుకుంది. చీర చినిగి పోయింది. జాకెట్టు కుడివైపు చినిగి పేలికయి అతుకు కూడా లేకుండా పోయింది. కొంగుతీసి నిండుగా కప్పు కుంది. శరీరంపై ఏర్పడిన గాయాలనుండి కొద్దికొద్దిగా రక్తం కారుతూనే ఉంది.

అప్పుడప్పుడు వరదలో కొట్టుకుపోతున్న మానవ, జంతు కళేబరాలు... ఒడ్డుపైకి చేరాలనుకుని విఫల మయిన ఒక పాము ఆసరా దొరికిన చెట్టుకొమ్మను పట్టు కొని బుసకొట్టింది. జలప్రళయ వింతశబ్దాలు ఒంటరి తనాన్ని భయపెడుతున్నాయి. అరవాలన్న ఆరాటంతో ఒంట్లో సత్తువంతా కోల్పోయినా పాదాలను బలంగా భూమికి అదిమి లేచే ప్రయత్నం చేసింది. తూలగా తను తాను సంబాళించుకొని నోటికొచ్చిన గాలి అరుపులు అరిచి కూలబడిపోయింది.

వర్షం తగ్గింది. ఆకాశంలో మాత్రం నల్లని మేఘాలు అలాగే కమ్ముకొని ఉన్నాయి. వరద ఉధృతి కూడా కొంత మేరకు తగ్గింది. మధ్యాహ్నామో సాయంత్రో తెలియడం

---

5 'ప్రభుత్వ చెవిముక్కుగొంతు ఆసుపత్రి' అని బోర్డు చూసినపుడల్లా నాకు నవ్వొస్తుంది. ఆమధ్య స్వైన్‌ఫ్లూ వస్తే అందరూ ముక్కులకి తెరలుకట్టుకుని కనిపించారు. అప్పుడు చట్టిముక్కులు కూడా జన జీవన స్రవంతిలో కలిసిపోయాయి. ముక్కు అంటే గుండెకి దడట! ఎందుకో తెలుసా. మనిషి తుమ్మినపు డల్లా ఇరవై అయిదు సెకండ్లు గుండె ఆగిపోతుంది. అందుకే దానికి చచ్చేభయం. ముక్కువల్ల ప్రయోజనా లేంటని ఓ కుర్రాడిని అడిగితే, అదిలేకపోతే కళ్ళజోడు ఎలా పెట్టుకుంటామండీ అని ప్రశ్నించాట్ట!

ఒక్క సత్యం చెప్పి ముగిస్తాను. మనం ఎక్కడికి వెళ్ళినా ముందుగా వెళ్ళేది మన ముఖం. అందులో ముందుగా వెళ్ళేది ముక్కు. అందుకని ముక్కు దేనికైనా ముందుంటుంది. మంచీ చెడూలను అల్లంత దూరానే పసికడుతుంది. చట్టికావచ్చు, గట్టికావచ్చు అని ముక్కులూ గొప్పవే. బ్రహ్మదేవుడు ఆయన పరివారం చేసే పొరబాట్లకి మనమేం చేస్తాం. దీనివల్ల మానవ సంబంధాలకేమీ కొరతరాదు. ■

## వి జయబావుట శ్రీశ్రీ

కుళ్ళు రాజకీయ
మహిషాసురుల
మదమడంచి
మర్ధించిన వాడా!
జనావళిలోన
సమర శంఖం
పూరించి నిదుర
లేపి ముందు
నిలిచిన వాడా!
పేదల గుండెల
మంటల నార్పేందుకు
స్వేద బిందువు
చాలన్న వాడా!

కార్మిక కర్షక
పదయుగళంలో
అణుబాంబులు
వెదికిన వాడా!
స్వర్గానికి నిచ్చెన
లేసి సర్వ జనావళిని
నడిపించిన వాడా!
నీ పలుకు పలుకులోన
భావసరళిని
వెదుకుతూ నీ విజయ
బాటలో నా విజయబావుటా
నెగురవేయాల
నుందిరా మా శ్రీశ్రీ!

ఆచార్య నరేంద్ర

లేదు. మసక చీకట్లు కమ్ముకుంటున్న వాతావరణం. కొడుకు భర్త మరోసారి మదలో మెదిలి గట్టిగా ఏడ్చింది శాంతమ్మ.

వాళ్ళు ఏమైపోయారోనన్న కీడు వంక మెదడును తొలిచేస్తూంది. వారు లేని తను ఎందుకు? బతుకుమీద ఆశ వదులుకుంది. చావడానికి నిశ్చయించుకొంది. పాము తలవైపు చేయి చాచింది. ప్రకృతి కరుణించిన సాటి ప్రాణి అనుకుందేమో బుస్సుమని విప్పిన పడగని ముడుచుకొని తలకొమ్మపై పెట్టి పడుకుంది. ఆ ప్రయత్నం ఫలించకపోయేసరికి బతకాలన్న చిరు ఆశ అంకురించింది శాంతమ్మలో. ఎలాగైనా ఆ దిబ్బనుండి బయట పడాలని తనను అక్కడికి చేర్చిన కర్రలాంటి వస్తువు ఆసరా కోసం చూస్తుండగా అల్లంత దూరంలో పడవ కనబడింది.

శాంతమ్మలో ఆశ చిగురించింది. ఒంట్లో ఎక్కడాలేని సత్తువ చేకూరింది. దిబ్బ మధ్యనున్న గుండ్రటి బండపైకి ఎక్కింది. రెండు చేతులు పైకెత్తి పడవకు సంకేతాలిస్తున్నట్లు గాలిలోకి ఊపింది. తన ప్రయత్నం ఫలించింది. పడవ తనకు చేరువవుతుంది. ఇక తాను ఒడ్డుకు చేరినట్లే... కొడుకును, భర్తను కనుగొన్నట్లు సంబర పడిపోయింది.

దిబ్బ దరి చేరింది పడవ. దృఢకాయులైన ఇద్దరు వ్యక్తులు దిగి పడవను తాడుతో చెట్టు కొమ్మకు కట్టి శాంతమ్మకు చేరువయ్యారు. వారి వెంట ఉన్న ఓ పులిహోర ప్యాకెట్టు, రెండు వాటర్ ప్యాకెట్లు శాంతమ్మ చేతి కందించి తినమన్నట్లు సంజ్ఞ చేసి చెట్టు కొమ్మపై కూర్చున్నారు.

శాంతమ్మకు ఆకలిగా ఉంది. దాహంగానూ ఉంది. కానీ ఆ భయంకర ప్రదేశం నుండి బయటపడుతున్నానన్న సంతోషం. ఆతురతతో తినాలనిపించలేదు. పులిహోర ప్యాకెట్టును కొంగుతో కట్టుకొని ప్యాకెట్లలోని వాటర్‌ని ఆబగా తాగింది. ఒంట్లోకి అమృతం పంపినట్టయింది. ఇద్దరివైపు కృతజ్ఞతాభావంతో చూసింది. ఆ సమయంలో ఆమె కళ్లకు వాళ్ళిద్దరు దైవంగా కనబడ్డారు. అప్రయత్నంగా చేతులెత్తి దండంబెట్టింది.

రెండు ఆకారాలు తీక్షణంగా ఆమెనే చూస్తున్నాయి. మద్యం మత్తులో ఎర్రగా మారిన కళ్ళు శూలాల్లా గుచ్చుకొంటున్నాయి.

"డబ్బులున్నాయా...!?" అంది ఒక ఆకారం.

ఉరుములేని పిడుగులాంటి ఆ మాటకు చలించి

పోయింది శాంతమ్మ. వెన్నులో అదురు, గుండెలో బెదురు, కాళ్ళలో వణుకు పుట్టింది.

''డబ్బు లెందుకురా...! సొమ్ములున్నాయ వొంటి మీద... సుక్కకూడా సక్కగుంది...!!'' అంది మరో ఆకారం విషపుచూపులు చూస్తూ.

వరదలోనుండి సుడిగుండంలోకి చిక్కుకుపోయినట్లు విలవిలలాడిపోయింది శాంతమ్మ. భీతిల్లిన నయనాలతో వారి రాక్షస చూపుల్ని చూస్తూ ఆపాదమస్తం వణికిపోయింది. మెడలోని సూత్రాన్ని, చెవి కమ్మల్ని కొంగుతో కప్పుంది.చేరువవుతున్న ఆ ఆకారాల్ని చూస్తూ ఘనీభవించుకుపోయినట్లు ముడుచుకు కూర్చుంది.

నాలుగు చేతులు ఆమెపై బడ్డాయి.

''వద్దు...మీకు దండంబెడతాను... నన్నేం చేయొద్దు... నన్ను కాపాడండి...!'' అంటూ వేడుకుంది.

ఆదుకోవలసిన ఆ అమానుష శరీరాలు, ఆమెపైకి రాబందుల్లా వాలాయి. పైశాచికంగా పాల్గారు పసివాడి ఆస్తిని ఆక్రమించుకున్నాయి. మరో తుఫానులో చిక్కుకుపోయింది శాంతమ్మ. గాలానికి చిక్కి ఒడ్డుకుపడ్డ చేపలా

## అక్కడే మొదలు

ఆధిపత్యమే
అన్నిటికి మూలం
నా చెయ్యిపైనుంటేనే
నీ చెయ్యి సురక్షితం
నీ తలపైకి లేచిందా
ఆ కాళ్ళు ఖతం

నదులు ఏటైనా ప్రవహిస్తాయి
ప్రవహించలేక
కడలి తరంగాలు
ఉన్నచోటే బుసకొడతాయి
అలలకు వ్యాకరణం రాసే
పాణిని పుట్టలేదింకా

నామాలూ క్రియలూ
విశేషణాలు కలగాపులగమై
కొత్త సమీకరణాల్తో
అతుక్కుంటాయి

మాటలు
శవాలకన్నా నిర్జీవం
వవానికి శరీరమన్నా వుంది
మైకుల్లోంచి వరద
మస్తిష్కాల నిండా బురద
భరించేది ఇంకెన్నాళ్లో కద!

ద్వైతం అద్వైతం, విశిష్టం
కాదంటే అచలం
నీకంటే స్థిరమైనది పరిపూర్ణం
సారాంశం ఆధిపత్యమేనా?

చరిత్ర చచ్చిపోదు
కొత్తరూపాల్లో పేల్తుంది.
భూమి అదే
ఆకాశం అదే
మధ్యలో పచ్చికలు తగలబడతాయి
మంట పేరు ఆధిపత్యం

అతడూ ఆమె
మధ్యన ప్రేమ
ఆకాశాన్ని ముక్కున కరచుకున్న
చిన్న చిన్న పిట్లు
గాలిని ఈదే తుఫాను రెక్కలు
అన్నింటిదీ ఒకే లోకం
ఇప్పుడు చెప్పు
నరుడా ఏమి నీ కోరిక?
'ఆధిపత్యం'

డా॥ ఎన్.గోపి

కొట్టుకుంది. ప్రాణాలకు తెగించి పోరాడింది. ఓడి పోయింది... ఆడతనంతోపాటు ఆమె ఒంటిపై ఉన్న సొమ్ముల్ని కూడా దోచుకున్నాయి. ఆ అలజడికి బెదిరి పోయిన పాము కొమ్మపై నుండి కదిలి తాడుకు చుట్టు కుని పడవవైపు సాగిపోయింది.

❖ ❖ ❖

హెలికాప్టర్ ద్వారా రక్షింపబడ్డ శాంతమ్మ శరణార్థుల శిబిరంలో జీవచ్ఛవంలా పడివుంది. వైద్య సిబ్బంది ఆమె ఒళ్ళంతా కారిన రక్తాన్ని తుడిచి బట్టలు మార్చి ప్రథమ చికిత్స చేశారు. సెలైన్ ఎక్కించారు.

స్పృహలోకి వచ్చి చూసుకునేసరికి తాను చాపపై పడు కుని వుంది.అటూ ఇటూ చూసింది. విశాలమైన షెడ్డులో వందలాది శరణార్థుల ఏడ్పులు... పెడబొబ్బలు... తుఫానులో అన్నీ కోల్పోయి ఆప్తుల ఆచూకీకోసం గాలిం

## అక్షరానికి వందనం

ఎవరు కలగన్నాడో, కనుగొన్నాడో కదా చావెక్కడిది
దీనికి?
అక్షరాలు అనంతసత్యాలు, అగ్నిసంతకాలు
మనిషిపోతే పోవచ్చు కాని అక్షరాలు మాత్రం
రాయిపైనో, రేకుపైనో, కాగితంపైనో,
కంప్యూటర్ చిప్‌పైనో అజరామరంగా నిలుస్తాయి.
అక్షరాలు మౌనంగా వున్నా
ఒక్కోసారి అద్భుత శతఘ్నుల్లా పేలుతాయి
ఆదిమానవున్నుండి, అరిస్టాటిల్ నుండి
అనంత సత్యాలను ఆవిష్కరించింది అక్షరం
తొక్కిపట్టినా, అణగదొక్కినా, మంటల్లో మాడిపోయి
కూడా
మళ్ళీ ఫినిక్స్ పక్షిలా లేచివస్తుంది అక్షరం
అక్షరాలు ఆలోచనాలోచనాలు
అక్షరాలు అజరామరాలు
అక్షరాలు అక్షయాలు
భాషేదయినా, ప్రాంతమేదయినా, దేశమేదయినా
అక్షరాలు అమృత సత్యసంప్రదాయాలు
అమ్మపాల తరువాత అక్షరాలే నేర్చుకునేది ఎవరైనా
అక్షరాలు నేర్చుకోవడంలోనే తప్పు జరిగిందా?
అనర్థాలనిస్తున్నాయి బతుకులో
లక్షలు సంపాదించామని విర్రవీగేవారి కన్న
అక్షరలక్షలు సంపాదించినవారే గొప్ప!
అమ్మపెట్టిన అన్నం తినడంలాంటిదే అక్షరాలు
నేర్వడం
కత్తికంటే కలం గొప్పదన్నారు
అందుకే అక్షరాన్ని చూసి భయపడుతారు
అక్షరాన్ని ఆయుధంగా వాడే వారుంటారు
అక్షరాన్ని అక్రమంగా వినియోగించేవారు కూడా
ఉంటారు
అక్షరం అమృతప్రాయం
మాటనేర్చిన మనిషికి
పదాలకు బొమ్మకట్టి చిత్రించిన మనిషికి వందనం
అక్షరానికి వందనం.
ఎన్ని యుగాలయినా, ఎన్నేళ్ళయినా
అక్షరాలు అజేయంగా నిలుస్తాయి
అక్షరాలు మేధాజనిత అమృతపుష్పాలు
అక్షరాలు బతుకు వాకిళ్ళలో సుందర రమ్యరంగ
వల్లులు
సాహిత్యపు పూదోటలో పరిమళభరిత పుష్పగుచ్ఛాలు
అక్షరాలను ఆవాహన చేయాలి
అక్షరాలకు అద్భుతరూపమిచ్చి స్వేచ్ఛాకపోతాల్లా
ఎగరేయాలి
ఓహ్! అక్షరమెంత గొప్పది!
అది నన్ను అగ్నిపునీతుడ్ని చేసింది
చచ్చి దీని కడుపున పుడతాను మళ్ళీ మళ్ళీ...

సబ్బని లక్ష్మీనారాయణ

## ఒక అనంతం

శ్రీశ్రీ అంటే ఒక అనంతం
ఒక గారడీ
ఒక అక్షర విన్యాసం
ఒక శబ్ద పరిమళం
ఒక మెరుపు దాడి
ఒక తిరుగుబాటు
శ్రీశ్రీ అంటే ఒక జనవాక్యం
ఒక జలదరింపు
ఒక వడగాడ్పు
ఒక చైతన్య శిఖరం
ఒక సరళీకృతం
ఒక ఓదార్పు హస్తం
శ్రీశ్రీ అంటే ఒక మహాప్రస్థానం
ఒక తెలుగు వెలుగు
ఒక సాహితీ జిగీష
ఒక సామాజిక స్పృహ
ఒ ఎర్రని బావుటా
ఒక విప్లవ నాదం!!

**జి.శైలూషి**

పులు... ఒక దిక్కు సేవలు అందించడంలో వివిధ శాఖల సిబ్బంది తలమునకలవుతున్నారు.

మరో దిక్కు టీవీ, పత్రికల వాళ్ళూ హడావుడి అంతా ఇంతాకాదు. పోటీపడి బాధితుల దగ్గరికి వెళ్ళి ఇంటర్వ్యూని చేస్తున్నారు. వార్తలు రాసుకుంటున్నారు. వీడియోలో చిత్రీకరిస్తున్నారు.

శాంతమ్మ ఆశతో తనవాళ్ళకోసం షెడ్డంతా కలియజూసింది. చికిత్స పొందుతున్న ప్రతి వ్యక్తి దగ్గరికి వెళ్ళి క్షుణ్ణంగా పరిశీలించింది. భర్త, కొడుకు ఛాయలు కానరాలేదు. ఇక తన వాళ్ళు తనకు దక్కరని నిర్ధారణ కొచ్చింది. ఒంటరయిన తన గమ్యం అగమ్యగోచరంగా తోచింది. ఒక దిక్కు తనపై జరిగిన అఘాయిత్యం... మరో దిక్కు తన వాళ్ళు దరమయ్యారనే వ్యధ మదిని తొలిచి వేస్తుంది.

చాపపై నుండి లేచి కూర్చొని ముడిచిన మోకాళ్ళపై తల ఆనించి బోరున ఏడ్చింది. అలా కళ్ళు మూసు కొని ఎంతసేపు ఏడ్చిందో తనకే తెలియదు.

శాంతమ్మ కళ్ళు తెరిచేసరికి ఆమె ముందు మీడియా ప్రత్యక్షమైంది. ఇంటర్వ్యూ చేసింది. తను తన వాళ్ళ గురించి తాను అనుభవించిన నరక యాతన గురించీ... తనపై జరిగిన దారుణ దోపిడీ గురించి వివరంగా చెప్పింది.

అతి ముఖ్యమైన వార్తగా చిత్రీకరించి. కథనాలు రాసుకుంది... ఫోటోలు తీసింది. అన్నీ కోల్పోయిన ఆమెకు తమవంతు సాయంగా అండగా ఉంటామంది. ఆమెను తీసుకొని కంట్రోల్ రూంలో ఉన్న రెవెన్యూ అధికారి ముందుంచుంది.

ఇంతలో నర్సు హడావుడిగా అక్క డికి పరుగెత్తు కొచ్చి...''సార్...! నర్సింగ్ క్యాంపులో ఒక పిల్లవాడు చనిపోయాడు సార్...!'' అంటూ రిపోర్టు చేసింది. అక్కడున్న మీడియా వార్తకోసం అటు పరుగెత్తింది.

శాంతమ్మలో అటు ఆందోళన, ఇటు కాస్త ఆశ చిగురించింది. మీడియా వాళ్లను అనుసరించింది.పిల్లల ఏడ్పులతో, డాక్టర్ల, నర్సుల సేవలతో టెంటు హృదయ విదారకంగా ఉంది. శాంతమ్మ అందులో వున్న ప్రతి పసివాడినీ పరిశీలిస్తోంది.

చిన్నగా మూలుగు... ఆ తర్వాత ఏడుపు కుడివైపు చివర వినబడింది. తానెరిగిన ధ్వని అది... తన చెవులు గుర్తించే పిలుపు అది... ఆ పిలుపువైపు పరుగెత్తింది శాంతమ్మ. తన కళ్ళను తానే నమ్మలేకపోయింది... తెల్లటి గుడ్డల్లో మెరిసిపోతున్న తన కొడుకును అందుకొని తనివితీరా ముద్దాడి గట్టిగా గుండెలకేసి హత్తుకుంది.

❖ ❖ ❖

అల్లంత దూరంలో వరసగా పడేసిన శాలకేసి వెళ్ళి చూసింది శాంతమ్మ, కనీసం భర్త శవమైనా కనబడుతుందేమోనని... కానీ... కానీ తనకు కనిపించింది... కాలం కాలనాగై కాటేసిన గాయాలతో నురగలు కక్కి పడివున్న తనను దోచుకున్న ఆ ఇద్దరి శవాలు. ■